## ఎమ్మెల్యే పర్యటన



ఆర్టీసీకాలనీ మసీదులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

**అల్వాల్:** వెంకటాపురం డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. కాలనీలోని ఓ మసీదులో జరగబోయే మొహరం పండుగ ప్రార్థనల ఏర్పాట్లను ఆయన వివిధ శాఖల అధికారులు, విద్యుత్ అధికారులు, శానిటేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొహరం పండుగ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, వీధిదీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, ట్రాఫిక్ వంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఎస్ఈ గోపయ్య, డీఈ సుబ్బారెడ్డి, ఏడీ రామాచారి, డీఈ టెక్నికల్ వెంకటాచారి, కూకట్‌పల్లి జోనల్ హెడ్ రవినాయక్, అల్వాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు అనిల్‌కిషోర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, రమేష్, మోసిన్, సురేష్, పవన్, ప్రశాంత్‌రెడ్డి, సోమయ్య, సతీష్, బోరా కమ్యూనిటీ సోదరులు అమీర్, యూసుఫ్, హమీద్ తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీసీ జగన్

**మల్లాపూర్:** సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ సూచించారు. బుధవారం మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దోమల నివారణ వ్యాపించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. మనం నివసించే ఇళ్ల చుట్టు పక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏఎంహెచ్ఓ మధుసూదన్ రావు, ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్



**గౌతంనగర్:** వర్షాకాల ముందస్తు చర్యల్లో భాగంగా గౌతంనగర్ డివిజన్‌లో బుధవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని భవానీనగర్, వాణినగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్, మల్కాజిగిరి శానిటేషన్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు మేకల రాముయాదవ్, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



**రామంతాపూర్ :** ఇంటర్నేషనల్ ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా ప్రారంభించారు. అనంతరం బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదాతలు దేవుళ్లతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాండయ్యగుప్తా, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి శ్రవణ్, నగేష్ గుప్తా, శ్రీనివాస్, భిక్షపతిగుప్తా, వెంకటేష్ , బాలకృష్ణ, బీజేపీ సీనియర్ నేత సాయికిరణ్ తదితరులున్నారు.

## జిమ్‌ను ముందుండి నడిపిస్తాం



కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న హనుమాన్ యూత్ ప్రతినిధులు

**మల్లాపూర్:** నాచారం సీడీఎస్ భవన్‌లో ఉన్న జిమ్‌ను జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు నడిపిస్తామని ముందుకొచ్చారు. గత కొంతకాలంగా మూతపడిన జిమ్‌ను తాము ముందుండి నడిపిస్తామని, తాళాలను ఇవ్వాలని కోరుతూ.. బుధవారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. జిమ్‌ను సక్రమంగా నడిపిస్తే మరో రూ.లక్షతో డబుల్స్, పోర్ స్టేషన్ మల్టీజిమ్ పరికరాలను కొనిస్తామని హామీ ఇచ్చారు. సుధాకర్, ఈశ్వర్, సంజీవ్‌కుమార్, శివ, రాజు, సుధాకర్, తస్లీమ్, శ్రీనివాస్, సంతు, హరిబాబు, జైహింద్, సంతోష్ తదితరులున్నారు.

# ఏళ్లుగా ఖాళీలు !

### నగర శివారు పురపాలికల్లో భర్తీ చేయని పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు

పురపాలికల్లో ఏళ్లుగా భర్తీ కానీ పోస్టులతో శాశ్వత పారిశుద్ధ్య కార్మికుల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. డ్రైనేజీలు శుభ్రం చేసే కామాటీలు, రహదారులు, వీధులు శుభ్రం చేసే స్వీపర్లు సరిపడా లేకపోవడంతో పట్టణాల్లో స్వచ్ఛత గాడి తప్పుతుంది. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలోని 16 పురపాలికల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉంది. ఏళ్లుగా పారిశుద్ధ్య విభాగాల్లో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకపోవడంతో ఉన్న కార్మికులపైనే అదనపు భారం పడుతోంది.

– సాక్షి,సిటీబ్యూరో

- ఉన్న ఉద్యోగులపైన అదనపు భారంతో పడకేస్తున్న పారిశుద్ధ్యం
- రోడ్ల పక్కనే పేరుకుపోతున్న చెత్తా,చెదారం
- తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు, పట్టించుకోని అధికారులు



**10 వేల జనాభాకు**

పురపాలకశాఖ పరిపాలనా విభాగం నిబంధనల ప్రకారం ప్రతి 10 వేల జనాభాకు 28 మంది రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాల్సి ఉన్నప్పటికీ.. అమలు కావడం లేదు. జిల్లాలోని బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట నగరపాలక సంస్థలు, కొంపెల్లి, దుండిగల్, మేడ్చల్, నాగారం, తూంకుంట, గుండ్లపోచంపల్లి, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 4,24,299 జనాభా ఉండగా.. ప్రస్తుతం సుమారు 10 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**28 పంచాయతీలు విలీనం**

ఘట్‌కేసర్, తూంకుంట, పోచారం, దమ్మాయిగూడ, నాగారం తదితర 7 పురపాలక సంఘాల పరిధిలోకి 28 పంచాయతీలు విలీనం కాగా.. మరో 34 గ్రామపంచాయతీలను కలుపుతూ.. అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మున్సిపాలిటీల్లో కూడా పారిశుద్ధ్య కార్మికులు అవుట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్నారు. పెరుగుతున్న జనాభా, కాలనీలకు అనుగుణంగా పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాల్సి ఉన్నప్పటికీ.. పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపైనే అధికభారం పడుతోంది.

**ప్యానల్ పోస్టులకే**

పురపాలికల్లో కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు, అకౌంటెంట్లు, ఆర్‌ఐలు, క్లర్కులు, బిల్ కలెక్టర్లు వంటి ప్యానల్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్న ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల విషయాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందనే విమర్శలున్నాయి. గతంలో టీఎస్‌పీఎస్సీ ద్వారా జిల్లాలోని పురపాలికల్లో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల్లో ప్యానల్ పోస్టులు భర్తీ అయ్యాయి. అయితే పారిశుద్ధ్య కార్మికుల పోస్టులు మాత్రం ఖాళీగానే ఉంటున్నాయి.

**పెరిగిన జనాభా**

నగర శివారు 13 పురపాలికల్లో గణనీయంగా జనాభా పెరుగుతుండటంతో సుమారు 10 లక్షల జనాభా దాటింది. ఈ లెక్క ప్రకారం శివారు పురపాలక సంఘాల్లో 2,840 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాల్సి ఉంటుంది. 13 పురపాలక సంఘాల్లో ప్రస్తుతం రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అవుట్ సోర్సింగ్ సేవల కింద నియమించిన కార్మికులతోనే పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు.

**లోప భూయిష్టంగా చెత్తసేకరణ**

నగర శివారు పురపాలికల్లో తడి, పొడి చెత్త సేకరణ లక్ష్యం నెరవేరడం లేదు. ప్రతిరోజూ చెత్తను వేరుచేసి సేకరించాల్సి ఉన్నా.. సరిపడా సిబ్బంది లేక ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. దీనికి నిర్లక్ష్యం కూడా ఉందని ఆరోపిస్తున్నారు. జిల్లాల్లో మొత్తంగా 16 పురపాలక సంఘాలు ఉండగా.. లక్షకు పైగా జనాభా కలిగిన పురపాలికల్లో ప్రతిరోజూ దాదాపు 65 టన్నులు, లక్ష లోపు జనాభా ఉన్న పురపాలికల్లో 40 టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది. సంబంధిత అధికారులు మాత్రం చెత్త వాహనాలకు మైకులు పెట్టుకుని తడి, పొడి చెత్తను వేరుచేసి అందజేయాలని ప్రచారం చేస్తున్నా.. ఆచరణలో అమలు నోచుకోవడం లేదు. కొన్ని వార్డుల్లో 2–3 రోజులకోసారి చెత్త తరలించే వాహనం రావడంతో అప్పటి వరకు ఇళ్లలోనే నిల్వ ఉంటోంది. చేసేదేమిలేక కాలనీలో రోడ్ల వెంబడి పారబోస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమల బాధను భరించలేకపోతున్నామని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డివిజన్ అభివృద్ధికి తోడ్పాటునందిస్తా



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ:** చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని ఐజీకాలనీ, విద్యామారుతీనగర్ కాలనీల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, సీసీరోడ్ల నిర్మాణాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దశలవారీగా అన్ని పనులు పూర్తయ్యేలా చూస్తానన్నారు. కాలనీల్లో రోడ్ల వెంట నిలిచిన వర్షం నీటిపై శానిటేషన్ సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాకాలం కావడంతో నీటి నిల్వలు ఉండే ప్రదేశాల్లో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, తద్వారా విషజ్వరాలు, అంటువ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను ఎత్తేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. బీఆర్ఎస్ నేతలు రాజుగౌడ్, శివకుమార్‌గౌడ్, మహేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మా, పద్మారెడ్డి, గిరిబాబు పాల్గొన్నారు.

**జెడ్సీకి ఎమ్మెల్యే వినతి..**

**ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్‌తో కలిసి ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. చిలుకానగర్ యాదగిరి రేషన్‌షాపు వద్ద సీసీ రోడ్డు, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనగర్‌కాలనీ, ధర్మపురి తదితర కాలనీల్లో స్ట్రామ్ వాటర్ డ్రైన్, సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. బీరప్పగడ్డ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, లైబ్రరీ, రామాలయం తదితర ప్రాంతాల్లో సీసీరోడ్డు లేక స్థానికులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన జెడ్సీ త్వరలో పరిశీలించి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కాప్రా:** దేశానికి వెన్నెముక అయిన అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నదన్నుగా నిలుస్తూ.. రైతుభరోసా పేరుతో పెట్టుబడి సాయం అందిస్తుందని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుభరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా కాప్రా తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతుభరోసా జమచేసి రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ నేతలు నాగేష్, విఠల్‌నాయక్, పత్తికుమార్, నాగరాజు, మల్లారెడ్డి, రాకేష్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీహరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్:** రాష్ట్రంలో రైతన్నలకు రైతుపథకం కింద ఆర్థికసాయం అందించినందుకు బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్.ప్రసాద్, ఇందిరాచంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డివిజన్ అధ్యక్షుడు రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, కృష్ణ, చార్లెస్, చంద్రశేఖర్, గోకుల్, రాఘవన్, ఆంధ్రూస్, శ్రీను, నర్సింగ్‌రావు, మోహన్, సంతోష్, నారాయణరెడ్డి, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



నేరెడ్‌మెట్‌లో..

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**రామంతాపూర్ :** మధురా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్లేట్లు, నోట్‌బుక్స్‌ను ట్రస్ట్ చైర్మన్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత 26 ఏళ్ల నుంచి తమ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని పాఠశాలలో చదువుకుంటున్న పేద, మధ్య తరగతి ప్రజలకు తనవంతు సాయంగా నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్స్, భోజన ప్లేట్లతో పాటు క్రీడా సామగ్రి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తూ.. ప్రోత్సహిస్తున్నామన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బీఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

**అల్వాల్:** నేటి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ బండి రాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాన్ని పురస్కరించుకుని నేరెడ్‌మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత ఆరోగ్యంపై చూపే ప్రభావం గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ ప్రదీప్, వైస్ ప్రిన్సిపాల్ అడవి రాజు, అకడమిక్ కో–ఆర్డినేటర్ గుణాకర్, రాజేష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లలిత, యాదగిరి, స్వాతి, శైలజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ విజేతలకు బహుమతులు ప్రదానం



బహుమతులు అందజేస్తున్న మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి

**మేడిపల్లి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బాష్యం బ్లూమ్స్ స్కూల్‌లో జరిగిన స్వచ్ఛ్ పీర్జాదిగూడపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్‌రావు మాట్లాడుతూ.. స్వచ్ఛ్ పీర్జాదిగూడలో విద్యార్థులు సైతం పాలుపంచుకోవాలని, తడి, పొడి చెత్తను వేరుచేసే విధానం, వీధికుక్కల నియంత్రణ వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ్ పీర్జాదిగూడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడిపల్లి ఎస్‌హెచ్ఓ గోవిందరెడ్డి హాజరై డ్రాయింగ్, క్విజ్, వ్యాసరచన, స్వచ్ఛతపై అవగాహన కల్పించేలా చిత్రాలు గీయడం, వంటి పలు పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇంజినీర్ సాయినాథ్‌గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, బాలమురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**మేడిపల్లి:** 11కేవీ పీఅండ్‌టీ కాలనీ ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

- 11కేవీ బుద్ధానగర్ ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.
- 11కేవీ ఆర్టీసీ డిపో ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి ఒంటి గంట వరకు కరెంటు నిలిపివేయబడుతుంది.
- 11కేవి చెన్నారెడ్డితోట ఫీడర్ పరిధిలో పీయంఐ వర్క్స్ కారణంగా 33/11 కేవీ పీర్జాదిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

**బోడుప్పల్:** విద్యుత్ మరమ్మతుల కారణంగా బోడుప్పల్‌లోని పలు కాలనీల్లో గురువారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. 11కేవీ ఆర్ఎన్ఎస్‌కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ వీరారెడ్డి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

**కుషాయిగూడ:** చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్, బీఎస్ఎన్ఎల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## రేపు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

**ఉప్పల్:** రేషన్‌షాపుల్లో కార్డుల పేరిట దళారులు, కార్యాలయాల్లో తిష్టవేసి నిజమైన లబ్ధిదారులకు రేషన్ అందకుండా చేయడాన్ని నిరసిస్తూ.. ఈనెల 27న ఉప్పల్ సివిల్ సప్లై కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు ధర్నా చేయనున్నట్లు జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రశేఖర్, ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, నాగరాజు పేర్కొన్నారు.

## విద్యార్థినులకు సాండల్స్ పంపిణీ



**అల్వాల్:** సేవా కార్యక్రమంలో భాగంగా సేవా భారతి సంస్థ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అల్వాల్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు సాండల్స్ పంపిణీ చేశారు. భీమరాజు, కృపాసాయి, శ్రీనివాస్, మహేందర్, నవీన్, శంకర్‌గౌడ్, బోగ విష్ణుమూర్తి తదితరులున్నారు.

## చైన్‌స్నాచర్ అరెస్ట్

**కుషాయిగూడ:** చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తిని కుషాయిగూడ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 22న ఏఎస్ రావునగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద నుంచి వాకింగ్ చేసుకుంటూ.. వెళ్తున్న వాణి అనే మహిళ మెడలోంచి బైక్‌పై వచ్చిన ఓ దుండగుడు 3.5 తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు అంబర్‌పేట్‌కు చెందిన షేక్ చాంద్‌బాషాగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు క్రైమ్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

### నిందితుడి రిమాండ్

**మల్లాపూర్:** ప్రభుత్వ ఉద్యోగాలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి మోసం చేసి తప్పించుకున్న తిరుగుతున్న వ్యక్తిని నాచారం పోలీసులు అరెస్ట్ చేశారు. నాచారం ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం .. సికింద్రాబాద్‌కు చెందిన గజ్జల సతీష్ కుమారుడు గజ్జల అభిషేక్ (40) నాచారానికి చెందిన శ్రీధర్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.24 లక్షలు వసూలు చేశాడు, సీనియర్ ల్యాండ్ సర్వేయర్‌గా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌ను తీసుకొచ్చి ఇచ్చాడు. మోసపోయానని తెలుసుకున్న బాధితుడు డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగగా.. ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పలువురి దగ్గర డబుల్ బెడ్రూమ్ పేరిట శ్రీధర్ చాలామంది దగ్గర డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. చందానగర్, కోరుట్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ తరహా కేసులు నమోదై తప్పించుకుని తిరగుతున్నాడని పోలీసుల విచారణలో తేలింది. బుధవారం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

## అన్న ప్రసాద వితరణ

**అల్వాల్:** అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సంద్భంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. బుధవారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఆర్యవైశ్య సోదరులు ప్రతి అమావాస్యకు అన్నసమాహారణ చేయడం అభినందనీయమన్నారు. మేడ్చల్–మల్కాజిగిరిజిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బలిజ రమేష్, ప్రధాన కార్యదర్శి నగేష్, అల్వాల్ మండల అధ్యక్షులు రవీందర్, సభ్యులు జగ్గయ్య, నరేందర్, సత్యం, వెంకటేష్, శ్రీహరి, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, రూపేష్, మల్లేష్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, లక్ష్మణ్, బీఆర్ఎస్ నేతలు జోలి రమేష్, నరేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పవన్, ప్రశాంత్‌రెడ్డి, హనుమాన్‌చారి, జావేద్, వెంకటేష్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**గౌతంనగర్:** అమావాస్యను పురస్కరించుకుని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మధుసూదననగర్‌లోని జైన్‌భవన్ వద్ద మల్కాజిగిరి మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటాం

**ఉప్పల్:** మానసిక ఒత్తిడికి గురై.. రుగ్మతతో బాధపడే వారికి అండగా ఉంటామని మీన్స్ మానసిక హెల్త్‌కేర్ సెంటర్ చైర్మన్ డాక్టర్ ప్రకాష్ పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ సరస్వతి కాలనీలోని హెల్త్ కేర్ సెంటర్‌లో నూతనంగా సైక్యాట్రిస్ట్ క్లినిక్‌ను ఇన్నర్ వీల్ రోటరీక్లబ్ మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి, వారి బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 20 ఏళ్ల నుంచి సామాజిక దృక్పథంతో వృద్ధులు అనేక రకాల సేవలను అందిస్తున్న మీన్స్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు. ఎలాంటి సాయమైన అందించేందుకు ముందు వరుసలో ఉంటామని వారు హామీ ఇచ్చారు.



## పెండింగ్ పనులు పూర్తి చేయండి



**రామంతాపూర్ :** డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ డ్రైన్ పైప్‌లకు మరమ్మతులు చేయాలని స్థానికులు కార్పొరేటర్ శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పెండింగ్ అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, అదే విధంగా ప్రగతినగర్‌లో డ్రైనేజీ లైన్లకు మరమ్మతులు చేపట్టి పునరుద్ధరిస్తామన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, ప్రవీణ్, జగదీశ్వర్‌రెడ్డి, శివ బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

**ఉప్పల్:** జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తప్పకుండా ఆదుకుంటానని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు సురేష్‌కుమార్ కుటుంబానికి తనవంతు సాయంగా రూ. లక్ష చెక్కును మృతుడి భార్యకు బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్, జర్నలిస్టులతో కలిసి అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సాయమైన ఆదుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు కలిసికట్టుగా ఉండాలని సూచించారు.



చెక్కు అందజేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు